# ఆంగ్లం వద్దు.. తెలుగే ముద్దు



'వినడానికోమనిషి' పుస్తకావిష్కరణ

- వక్తల ఉద్ఘాటన
- ముగిసిన ప్రపంచ తెలుగు మహోత్సవాలు



సిద్ధార్థ కళాపీఠం ప్రధాన కార్యదర్శి నాగళ్ల గురుప్రసాదరావు

అట్టహాసంగా ప్రారంభమైన ప్రపంచ తెలుగు మహోత్సవాలు ముగిశాయి. మూడ్రోజుల పాటు తెలుగు ప్రాముఖ్యత.. పరిరక్షణ.. భవిష్యత్ కార్యచరణపై వాడివేడిగా చర్చలు జరిగాయి. అమూల్య సందేశాలిచ్చిన అతిథులు వారి గమ్యస్థానాలకు వెళ్లిపోయారు. 'మిగిలింది.. చేయాల్సింది ఒకటే! తెలుగుకు తెగులు రాకుండా చేయడం. తెలుగు తల్లికి.. తెలుగు జాతికి ఉన్నత స్థానం ఇవ్వడం' అని నిర్వాహకులు కోరారు.